క్లుప్తంగా

ఉత్తమ వ్యవసాయ పద్ధతులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాశాల విద్యార్థులు

మోటకొండూర్ : రైతులు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉత్తమ వ్యవసాయ పద్ధతులను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు మండల రైతులకు బుధవారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పుట్టపాక సౌమ్య, సభాబేగం, హుడా నిలోఫర్, షాలిని, మద్దూరి హన్సికారెడ్డి, రైతు బొట్ల శ్రీనివాస్ ఉన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా శివకృష్ణగౌడ్



శివకృష్ణ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తాటిపాముల శివ కృష్ణగౌడ్ బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, ముగ్గు నర్సింహ ఉన్నారు.

బీజేపీలో చేరిక



నీలం శరత్‌కు పార్టీ కండువా కప్పుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్

భువనగిరి : పట్టణంలోని 13వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు నీలం శరత్ బుధవారం కౌన్సిలర్ జనగాం కవితానర్సింహాచారి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు మొగులయ్య, బొమ్మ మదన్మోహన్, దేవరకొండ క్రాంతి, మంద నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలి



దీపాదాస్ మున్షీకి వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్, నాయకులు

చౌటుప్పల్ : భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని కోరుతూ నేలపట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ బుధవారం కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట ఆల్‌ఇండియా హ్యాండ్లూమ్ హౌజ్ మాజీ డైరెక్టర్ భారత వాసుదేవ్, చేనేత సహకార సంఘాల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అప్పం రామేశ్వరం, చిలుకూరు లక్ష్మీనర్సయ్య ఉన్నారు.

మహిళలకు సన్మానం



మహిళలను సన్మానిస్తున్న చైర్మన్, ఉద్యోగులు

భువనగిరిటౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి మహిళా కౌన్సిలర్లకు, మహిళా ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంతోనే కార్మికులకు గుర్తింపు



శిక్షణ పొందుతున్న కార్మికులు

ఆత్మకూరు(ఎం) : వృత్తి నైపుణ్యంతోనే కార్మికులకు గుర్తింపు లభిస్తుందని సీఐడీసీ ట్రెనింగ్ కోఆర్డినేటర్ శ్రీనువాస్ అన్నారు. బుధవారం మండలంలోని పల్లెర్లలో కార్మికుల సంక్షేమ మండలి కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్మాణ రంగంలో కార్మికులకు 15రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం సర్టిఫికెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, టెక్నికల్ అడ్వైజర్ హసీబ్, ఇన్‌స్ట్రక్టర్ మెట్ట మధు, డీఈఎంఈఓ కల్వల హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ తండ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును అన్ని రంగాల్లో తీర్చిదిద్దుకుందాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : ఆలేరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుకుందామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో జీఓ 58లో దరఖాస్తు చేసుకున్న 58మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పట్టణంలోని 1026 సర్వేనంబర్‌లో అక్రమంగా ప్లాట్లు అక్రమించుకున్న వారిపై తహసీల్దార్‌తో దర్యాప్తు చేయించి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆలేరు ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. ఆలేరు ప్రాంతంలో ఉన్న సమస్యలను ఒకొక్కటి పరిష్కరించుకుందామన్నారు. త్వరలోనే ఆలేరు ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, కొలనుపాక బ్రిడ్జిని ఈ వారంలో పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ అశోక్, వస్పరి శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎగ్గిడి శ్రీశైలం, ఎజాజ్, ఉట్కూరి సురేష్, లోకేష్, జహంగీర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా

తుర్కపల్లి : ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని వేల్పుపల్లి నుంచి జంగారెడ్డికుంట వరకు బీటీరోడ్డును, చిన్న లక్ష్మాపూర్ గ్రామపరిధిలోని పోట్టిమర్రితండా నుంచి నాగాయపల్లి వరకు బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో వెనకబడిన కులాలకు మేలు జరుగుతుందన్నారు. మహిళలకు మహిళ సంఘాల ద్వారా వ్యాపారం చేసుకోవడానికి కోటీ రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు అందజేస్తుందన్నారు. అనంతరం పెద్దతండా, ఫీర్యతండాల్లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు వాణిఅమరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాబునాయక్, ఎంపీటీసీలు గిద్దే కరుణాకర్, చాడ సంతోషిభాస్కర్‌రెడ్డి, కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్, భాస్కర్‌నాయక్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లి : సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న బీర్ల ఐలయ్య

గ్రామాలు, పాఠశాలల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : గ్రామాల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక కస్తూరిబా పాఠశాల గదులను, ఆవరణాన్ని పరిశీలించి ప్రిన్సిపాల్ సరితను అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్‌ని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పెండెల భారతమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, జెడ్పీ జిల్లా కోఆప్షన్ మెంబర్ జోసఫ్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ సైదులు, టీఎస్‌ఈడబ్ల్యూ ఐసీడీసీ ఈఈ విరూపాక్ష, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జె.సరిత, ఎంపీఓ రవీందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, ప్రవీన్‌కుమార్, నాయకులు విష్ణు, జోజి, సత్యనారాయణ, పాండు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మోత్కూరు : విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ధైర్యంతో పరీక్షలు రాయాలని, అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని అన్నారు. మోత్కూరు ఉన్నత పాఠశాల ఎంతో మందిని ఉన్నత శిఖరాలకు చేర్చిన చరిత్ర ఉందన్నారు. మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయించే బాధ్యత తనదేనని, ఆర్టీసీ బస్‌డిపో, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు. పాఠశాల హెచ్ఎం తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, కమిషనర్ సి.శ్రీకాంత్, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

మొల్లమాంబ మహిళా లోకానికి ఆదర్శం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : తొలిసారిగా రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్లమాంబ మహిళా లోకానికి ఆదర్శమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం కవయిత్రి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని కుమ్మరివాడలో ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే ఆమె విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. భువనగిరి కుమ్మరివాడలో మొల్లమాంబ విగ్రహం ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కుమ్మరి కులం సభ్యులు నేటికీ అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కవయిత్రి మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తాడూరి కిష్టయ్య, చిరుగారి అంజయ్య, తాడూరి మల్లేష్, మరికొండ మల్లేశం, బాలమల్లేష్, తాడూరి ఆంజనేయులు, మల్లేష్, జహంగీర్, తాడూరి రాకేష్, కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : మొల్లమాంబ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొలమాంబ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, కుమ్మరి సంఘం అధ్యక్షుడు చిలువేరు నర్సింహ, చిలువేరు అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, బాలకృష్ణ, నర్సింహ, తదితరులున్నారు.

పిల్లలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలి

మోత్కూరు : పిల్లలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక, ప్రజాభారతి సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో వేమల ఫౌండేషన్, ఎస్ఎస్‌బీఎస్ కళాశాల అనంతపురం ఆధ్వర్యంలో వేమన పద్యపఠన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వేమన పద్యాలతో చిన్నారులు ఎంతో విజ్ఞానం పెంపొందించవచ్చన్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలల మహిళా హెచ్ఎంలను, ఉపాధ్యాయులను మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవీందర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు అవిశెట్టి అవిలుమల్లు, ప్రజాభారతి మాజీ అధ్యక్షుడు పి.మనోహరాచారి, గౌరవ అధ్యక్షుడు ఎస్ఎన్ చారి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయుల సన్మానంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ కవిత తదితరులు

కార్పొరేషన్ల ఏర్పాటుపై కుల సంఘాల హర్షం

భువనగిరిటౌన్ : ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పెంట నర్సింహ, కుక్కదుగు సోమయ్య, కూర వెంకటేశం, గోరెంకల శివశంకర్, సాదు విజయ్, ఎట్టబోయిన గోపాల్, బిసుకుంట్ల సత్యనారాయణ, పిట్టల బాలరాజ్, కమ్మ వెంకటేష్, అశోక్, కొలుపుల కృష్ణ, కూర గోపాల్, సిద్దులు ఉన్నారు. అలాగే పద్మశాలి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని పద్మశాలి సంఘం జిల్లా కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, జెల్లా జగదీష్, దయాకర్, సుదర్శన్ ఉన్నారు.

ఆలేరురూరల్ : గొల్లకురుమల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రకటన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, అందుకు సహకరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు, మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, రాష్ట్ర ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, యాదగిరి, సిద్దులు, సాగర్, మల్లేష్, పేరపు రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనపై బుధవారం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపునూరి వీరేషం, పట్టణ అధ్యక్షుడు ఐత వెంకటేష్, మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్, నాయకులు సత్యం, ప్రకాష్, శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో బుధవారం ఆర్యవైశ్య, పద్మశాలి కులస్తులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీలకు వేర్వేరుగా పాలాభిషేకాలు చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కౌన్సిలర్ కాంశెట్టి శైలజభాస్కర్, ఆయా సంఘాల ప్రతినిధులు మంచికంటి భాస్కర్, చిక్క నర్సింహ, కాంశెట్టి చంద్రశేఖర్, పాలడుగు వెంకటేశం, సోమవరపు సత్తయ్య, బడుగు లక్ష్మయ్య, బొబ్బిళ్ల మురళి, గోశిక రవి, నర్సింహ, బడుగు నర్సింహ, సత్తిబాబు, పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : పాలాభిషేకం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

మోత్కూరు : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మాదాసు నర్సింహ, ముద్దెరబోయిన కృష్ణ, దాసరి అర్వపల్లి, శంకరయ్య, మత్స్యగిరి, వెంకన్న, రాములు పాల్గొన్నారు.

పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం..

తెలంగాణ ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం భిక్షపతి బుధవారం హర్షం వ్యక్తం చేశారు. వారిలో సంఘం నాయకులు పోచం కన్నయ్య, రేగోటి ఉషారాణి, దోర్నాల సుజాత, సభ్యులు వేముల నారాయణ, జిల్లా రవీందర్, పెండెం రాజారామ్ పాల్గొన్నారు.

బలిజ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

తెలంగాణ ప్రభుత్వం లింగాయత్ (బలిజ) కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఆ సంఘం జిల్లా నాయకురాలు కర్నె జ్యోతివీరేషం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆమె వెంట నాయకులు పట్నూరి అంజయ్య, ఎస్.నరేష్, కర్నె బసవయ్య, పట్నూరి శివ, కోటి, ఆరాని శశి, శేఖర్, భిక్షపతి, విజయ్ తదితరులు ఉన్నారు.



చౌటుప్పల్ : సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీలకు ఆర్యవైశ్యుల పాలాభిషేకం

రామన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రకటన చేయడం పట్ల రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు.

భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికుల సంక్షేమం కోసంసీఎం రేవంత్‌రెడ్డి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర చేనేత నాయకుడు తడక వెంకటేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కుడికాల సృజన, కడవేరు వెంకటేష్, తడక గౌరీశంకర్, అంకం పాండు, ఆటిపాముల నాగేశ్, అంజమ్మ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి



ధర్నా చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో సర్వే నంబర్ 28లో ఉన్న 76ఎకరాల ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలి సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు వెంటనే కేటాయించాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాగపురి యాదగిరి, ప్రవీణ్‌కుమార్, ప్రభాకర్, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన సాగుతో అధిక లాభం

బొమ్మలరామారం : రైతులు ఉద్యానవన పంటలను సాగుచేసి అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన అధికారి సైదులు అన్నారు. బుధవారం మండలంలోని మల్యాల రైతువేదికలో యువతకు నిర్వహించిన నైపుణ్య శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగుతో పాటు ఇతర పండ్ల తోటల సాగుతో సాధించే దిగుబడి, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ పథకాలను వివరించారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట సహాయ సంచాలకులు పద్మావతి, మండల వ్యవసాయ అధికారి పద్మ, ఏఈఓలు వెంకటేష్, రాజశేఖర్, వరలక్ష్మి, మౌనిక, కావ్య, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉద్యానవన అధికారి సైదులు

లక్ష్యం మేరకు రుణాలు మంజూరు

భువనగిరిటౌన్ : లక్ష్యం మేరకు రుణాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీరామకృష్ణ తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ బుధవారం వివిధ శాఖలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన మాట్లాడారు. అణగారిన వర్గాలకు రుణాలు మంజూరు చేసి వారు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకులు చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు అధికారులు పావన్‌కీర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, స్త్రీనిధి లబ్ధిదారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

భువనగిరి : ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ పరీక్షలు ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా 30 కేంద్రాల్లో బుధవారం నిర్వహించిన పరీక్షకు 63,29 మంది విద్యార్థులకు గాను 5,950 మంది హాజరయ్యారు. 369 మంది గైర్హాజరైనట్లు డీఐఈఓ రమణి తెలిపారు.

ఎయిమ్స్‌ను సందర్శించిన సీపీఎం బృందం

బీబీనగర్ : బీబీనగర్ ఎయిమ్స్‌ను బుధవారం సీపీఎం బృందం సందర్శించింది. ఎయిమ్స్ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ.. ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నాణ్యమైన వైద్యం అందుతున్న నమ్మకంతో సుదూర ప్రాంతాల నుంచి రోగులు ఇక్కడి వస్తున్నారని, కానీ, పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందకపోవడతో వెనుదిరుగుతున్నారని పేర్కొన్నారు. అలాగే రోగులు ఓపీ కార్డు పొందడానికి ఇబ్బందులు పడుతున్నారని, కౌంటర్లు పెంచాలని కోరారు. ఔట్‌సోరింగ్ ఉద్యోగుల నియామకంలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, విచారణ జరపాలన్నారు. అన్నపూర్ణ క్యాంటీన్ ఏర్పాటు చేసి రోగులకు ఉచిత భోజనం వసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నర్సింహ, అనురాధ, బాలరాజు, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు,



ఎయిమ్స్ మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న నాయకులు

పథకాల అమలుకు హామీ ఇవ్వాలి

మోత్కూరు : చేనేత మిత్ర, చేనేతకు చేయూత, చేనేత బీమా పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పాలడుగు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఇప్పటికే చేనేతకు చేయూత, చేనేత బీమా పథకాలు ఐదు మాసాలుగా నిలిచి పోయాయని, చేనేత మిత్ర పథకం అక్టోబర్ నెలలో ముగుస్తున్నందున తిరిగి ప్రారంభిస్తారో లేదో అనే అనుమానం, ఆందోళన చేనేత కార్మికుల్లో ఉందన్నారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకురాలు జెల్ల నాందేవ్, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, పసునూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

చౌటుప్పల్ : డీఎస్సీ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ కొప్పు విజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ అభ్యర్థులు ఈనెల 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజర్వేషన్, మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు.అదే విధంగా బ్యాంకింగ్, ఫైనాన్స్ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు కూడా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు 26 ఏళ్లలోపు వయస్సు కలిగి ఉండాలని, గురువారం (నేడు) నుంచి ఈనెల 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాల కోసం నల్లగొండ కార్యాలయంలో లేదా 08682–220007ను సంప్రదించాలన్నారు.

కార్పొరేషన్ల ఏర్పాటు ఎన్నికల జిమ్మిక్కు

మోత్కూరు : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామనడం పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసపుచ్చడానికి ఎన్నికల జిమ్మిక్కని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలో గల శ్రీపద్మావతి సమేత, శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఆలయ నిర్మాణ ధర్మకర్తలు కోట మల్లారెడ్డి, పుష్పలత మాట్లాడారు. నేటి నుంచి 19వ తేదీవరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంత పునఃప్రారంభంపై ప్రచారం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించనున్న పశువుల సంత పునఃప్రారంభంపై బుధవారం తిరుమలగిరి, అమ్మనబోలు సంతల్లో మోత్కూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మైక్, కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గుండాల : మండలంలోని అనంతారం గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎంపీటీసీ బొంగు శ్రీశైలం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మ డెన్నిస్‌రెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని లచ్చమగూడెం గ్రామంలో బుధవారం ఎంపీపీ గుత్తా ఉమాదేవి సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, భిక్షపతినాయక్, శ్రీను ఉన్నారు.

అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

భువనగిరి క్రైం : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలని బుధవారం పట్టణంలో డీసీపీ రాజేష్‌చంద్రాకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ ఉన్నారు.

విద్యా రంగాన్ని కాపాడుకుందాం

వలిగొండ : ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రగతి డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, సుద్దాల సాయికుమార్, దేవేందర్, గణేష్, పల్లవి, స్వాతి, రవళి ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

బీబీనగర్ : మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామపరిధిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా బుధవారం రాఘవాపురం, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లో శ్రమదానం చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పాండురంగశర్మ, ప్రోగ్రాం నిర్వాహకులు విజయలక్ష్మి, స్రవంతి, ప్రతిభ, సంతోష పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో ఎంపీడీఓ పర్యటన

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు తొలగించాలని ఈనెల 10న సాక్షిలో ప్రచురితమైన కథనానికి ఎంపీడీఓ దేవిక బుధవారం స్పందించి గ్రామంలో పర్యటించారు. రోడ్డుపై నిలిచిన మురుగునీరును తొలగించాలని గ్రామస్థాయి అధికారులను ఆదేశించారు.

శ్రీబసవ లింగేశ్వరస్వామి రథోత్సవం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీగంగాపార్వతీ సమేత శ్రీ బసవ లింగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ముక్తాపూర్‌లో రథోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలి మండలి చైర్మన్ ఏనుగు మహిపాల్‌రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటి పురుషోత్తం, మధుసూదన్ రెడ్డి, యాదిరెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

'రేపల్లె' ఆగింది.. పేట మురిసింది

- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు
- తగ్గనున్న దూరభారం

రామన్నపేట : మూడేళ్ల నిరీక్షణ తరువాత రామన్నపేట రైల్వేస్టేషన్‌లో బుధవారం రేపల్లె ఎక్స్‌ప్రెస్ రైలు ఆగింది. రైలు నిలుపుదలతో హైదరాబాద్, సికింద్రాబాద్‌కు రాకపోకలు సాగించే ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉండనుంది. ప్రయాణ ఖర్చులు, దూరం తగ్గడంతో పాటు సమయం ఆదా కానుంది. దీంతో రామన్నపేట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రామన్నపేట రైల్వేస్టేషన్‌లో నారాయణాద్రి, జన్మభూమి, రేపల్లె, ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ రేళ్లతో పాటు మిర్యాలగూడ–కాచిగూడ మధ్య డెమో రైళ్లు నడిచేవి. కరోనా అనంతరం ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపడం లేదు. జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌తో పాటు డెమో రైలును మాత్రమే నడుపుతున్నారు. ఇటీవల దక్షిణ మధ్య రైల్లేశాఖ పరిధిలో పలు రైళ్లకు అదనపు స్టాప్‌లను ప్రకటించింది. తాజా ఉత్తర్వుల్లో రేపల్లె ఎక్స్‌ప్రెస్ రైలును రామన్నపేట స్టేషన్‌లో నిలిపేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం నుంచి రేపల్లె ఎక్స్‌ప్రెస్‌ను రామన్నపేట స్టేషన్‌లో ఆపనున్నారు.



రామన్నపేట రైల్వేస్టేషన్‌లో ఆగిన రేపల్లె ఎక్స్‌ప్రెస్

రైలు ఆపడం శుభపరిణామం



రేపల్లే ఎక్స్‌ప్రెస్ రైలును రామన్నపేటలో ఆపడం శుభపరిణామం. దీంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. సికింద్రాబాద్, మౌలాలి, బీబీనగర్ వంటి ప్రాంతాలకు వెళ్లిరావడం సులువు అవుతుంది. రైలును నిలుపుతున్నందుకు రైల్వే అధికారులకు కృతజ్ఞతలు.

- గట్టు మల్లేశం, రామన్నపేట